క్లుప్తంగా

బంజారా సేవా సంఘం మండల కమిటీ ఎన్నిక



మాక్లూర్: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు ఆలిండియా బంజారా సేవా సంఘం మండల నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చౌహాన్ గోపి, ప్రధాన కార్యదర్శిగా కేతావత్ బావసింగ్, ఉపాధ్యక్షుడిగా దేదావత్ రమేశ్, క్యాషియర్‌గా శర్మన్, సంయుక్త కార్యదర్శులుగా రాథోడ్ సునీల్, బాదావత్ ప్రేమ్, సంయుక్త కార్యదర్శిగా నేనావత్ వినోద్ యెన్నికయ్యారు. నాయక్‌లను అందిరి అమోదం మేరకు ఎన్నుకున్నారు. అనంతరం మాజీ కార్పొరేటర్ రాయ్‌సింగ్ నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

పాఠశాలలకు షోకాజ్ నోటీసులు

బాల్కొండ: మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలకు ఎంఈవో రాజేశ్వర్ బుధవారం షోకాజ్ నోటీస్‌లను అందజేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు అందడంతో తనిఖీ నిర్వహించి పలు ప్రైవేట్ పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు ఎంఈవో పేర్కొన్నారు.

పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి



రెంజల్: ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రత పాటించాలని ఎంఈవో ఆంజనేయులు సూచించారు. బుధవారం రెంజల్ హైస్కూల్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, స్వచ్ఛ కార్మికులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో సోమలింగంగౌడ్, కిశోర్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, కరీం, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

మామిడిపల్లి వీడీసీ ఏర్పాటు



మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లిలో గ్రామాభివృద్ధి నూతన కమిటీని అన్ని కులాల ప్రజలు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగోనె సంతోష్, కోశాధికారిగా బొడిగె శ్రీనివాస్, సభ్యులుగా చింత పురుషోత్తం, పాల్దె గంగాధర్, ముత్యం, అంత్రం జగన్, రుద్రంగి గంగాధర్, నర్సయ్య, కాశీరాం, రమేశ్, ప్రసాద్, కూనరెడ్డి, ప్రకాశ్, పోశెట్టి, ప్రశాంత్ ఎన్నికయ్యారు.

రైతులకు బోనస్ చెల్లించాలి


ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం సన్నరకం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 ఇస్తామన్న బోనస్ వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్ మంగళవారం డిమాండ్ చేశారు. రైతులకు బోనస్ డబ్బులు ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

రానున్న ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఆర్మూర్‌టౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చేలా పార్టీ అధిష్ఠానానికి విన్నవిస్తానని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బైనెండ్ల ప్రశాంత్, నరేంద్ర గౌడ్, బాణాల సుమన్, తెల్లారి రాకేశ్, వినోద్, శ్రీకాంత్, కిశోర్, లక్ష్మణ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



బోధన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించే పసుపు బోర్డు ప్రారంభోత్సవ సభను పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేశ్ కోరారు. బుధవారం పట్టణ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, సుధాకర్ చారి, గోపికిషన్, కందగట్ల రాంచంద్రారావు, సిర్ప సుదర్శన్, ఇంద్రకరణ్, నాయకులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- నిర్వహణ కరువు, కానరాని క్రీడాపరికరాలు
- ఇబ్బంది పడుతున్న క్రీడాకారులు



కుద్వాన్‌పూర్‌లో నిరుపయోగంగా మారిన క్రీడా ప్రాంగణం



శాపూర్ క్రీడా ప్రాంగణంలో పెరిగిన పిచ్చిమొక్కలు

నందిపేట్: గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు గత ప్రభుత్వం ఊరూరా రూ. లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలు నిర్మించింది. నిర్మాణమే లక్ష్యంగా అధికారులు స్థానిక సర్పంచులు, కార్యదర్శులపై ఒత్తిడి తీసుకొచ్చి ఎక్కడ పడితే అక్కడ నిర్మించారు. ఇందులో చాలా వరకు చెరువులు, నీటి పరివాహక ప్రాంతాలు, గుట్టలు పాఠశాల ఆవరణల్లో ఏర్పాటు చేశారు. వాటిలో వ్యాయామ పరికరాలు, వాలీబాల్, ఖోఖో పోల్సు నెలకొల్పి బోర్డులు ఏర్పాటు చేసి మమ అనిపించారు.

క్రీడా ప్రాంగణాల నిర్వహణ లేక ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి వర్షపు నీరు నిలిచి ఆటలు సాగడం లేదు. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగమయ్యాయి. క్రీడా పరికరాలు, కిట్లు ఎక్కడికి కెళ్లాయో ఎవరికీ తెలియదు. దీంతో పశువుల కొట్టాలకు నిలయాలుగా మారాయి. ఇకనైనా అధికారులు స్పందించి వాటిని వినియోగంలోకి తీసుకొస్తే క్రీడాకారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

వాడుకలోకి తీసుకురావాలి

క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. పిచ్చి మొక్కలు పెరిగి అటవీ ప్రాంతంగా తలపిస్తున్నాయి. ప్రాంగణాలను వాడుకలోకి తీసుకురావాలి. యువకులకు, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలి.

– నరేందర్, శాపూర్, నందిపేట

వినియోగంలోకి తీసుకొస్తాం

అప్పట్లో స్థలాలు లేక గత ప్రభుత్వ ఆదేశాలతో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపిక చేసిన స్థలాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశాం. ఆటలు ఆడేందుకు వీలు లేకుండా ఉన్న వాటిని గుర్తించి వాటిని బాగు చేయించి వినియోగంలోకి తీసుకొస్తాం.

– ఎం శ్రీనివాస్, ఇన్‌చార్జి డీపీవో, నిజామాబాద్

ఆర్టీసీ ఉద్యోగులపై సమ్మె కేసులు ఎత్తివేయాలి

బోధన్: ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం 2019 ఏడాదిలో 52 రోజుల పాటు నిరవధిక సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా బోధన్ డిపోలో సమ్మెలో పాల్గొన్న 30 మంది డిపో ఉద్యోగులు, పలువురు ఉద్యమారుల పై పోలీసులు అప్పట్లో కేసులు నమోదు చేశారు. ఆరేళ్లుగా ఉద్యోగులు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని కోర్టుకు హాజరైన ఉద్యోగులు బయటకు వచ్చి మాట్లాడారు. నిరవధిక సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమంలో ఉన్న ఉద్యోగులను స్థానిక పోలీసులు అక్రమ అరెస్టు చేసి కేసులు పెట్టారని వారు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అధికారంలోకి రాగానే కేసులు రద్దు చేస్తామని హామీ ఇచ్చారని, 18 నెలలు గడిచిన కేసులు ఎత్తివేసే ఆలోచన చేయకపోవడం బాధకరమని పేర్కొన్నారు. సమ్మె కాలం జీతాలు చెల్లించిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు ఎత్తివేయాలని కోరారు. నాయకులు అన్వర్ ఖాన్, సుదర్శన్, దయానంద్, కొండలరావు, ఏఆర్‌కే రెడ్డి, గౌతం కుమార్ పాల్గొన్నారు.

అసంపూర్తి రోడ్డుతో అవస్థలు



అసంపూర్తిగా చేపట్టిన వాడి-పచ్చలనడ్కుడ డబుల్ రోడ్డు

వేల్పూర్: మండలంలోని వాడి గ్రామానికి పచ్చలనడ్కుడ నుంచి చేపట్టిన డబుల్‌రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. దీంతో ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. తర్వాత ప్రభుత్వం మారడంతో రహదారి పనులు జరగలేదు. కొన్ని నెలల క్రితం తారురోడ్డు నిర్మాణానికి కంకర వేసి సిద్ధం చేశారు. ఎండాకాలం ముగిసేనాటికి తారు వేయడం పూర్తవుతుందని గ్రామస్తులు ఆశించారు. కానీ వర్షాకాలం ప్రారంభమైనా తారు వేయలేదని గ్రామస్తులు వాపోతున్నారు. పచ్చలనడ్కుడ నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వాడి గ్రామం ఉంటుంది. వాడి గ్రామస్తులు తమ అవసరాల నిమిత్తం ఎక్కడికి వెళ్లాలన్నా ఇదే రహదారి గుండా వెళ్లాల్సి ఉంటుంది. కంకర రోడ్డుపై నిత్యం ఇబ్బంది పడుతూ ప్రయాణించాల్సి వస్తోందని వాపోతున్నారు. రోడ్డు పూర్తి చేయాలని కాంట్రాక్టరును కోరితే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కూలేదాకా చూస్తారేమో?

- శిథిలావస్థకు చేరిన రేకుల షెడ్డులో ఆర్టీసీ లాజిస్టిక్ కేంద్రం
- పట్టించుకోని అధికారులు



రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన లాజిస్టిక్ కేంద్రం



శిథిలావస్థలో ఉన్న లాజిస్టిక్ కేంద్రం

బోధన్: పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రేకుల షెడ్డులో డిపో అధికారులు లాజిస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ షెడ్డు శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. షెడ్డు కూలేదాకా దాక అధికారులు వేచి చూస్తారేమోనని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ రేకుల షెడ్డులో ఒక వైపు రెండు ఇరుకు గదుల్లో మూడేళ్ల క్రితం లాజిస్టిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మరో వైపు రెండు గదులు వ్యాపార దుకాణాల నిర్వహణకు అద్దెకు ఇచ్చారు. ఈ షెడ్డు పై కప్పు దెబ్బతిని రంధ్రాలు ఏర్పడ్డాయి. కనీసం మరమ్మతులు కూడా చేపట్టలేదు. లాజిస్టిక్ కేంద్రం వినియోగదారులకు సంబంధించిన వస్తువులను నిల్వ చేయడం, నిర్వహణ ప్రక్రియ కొనసాగిస్తున్నారు.

1985లో నాటి ప్రభుత్వం బోధన్-నిజామాబాద్ వెళ్లే ప్రధాన రోడ్డుకు అంచున, ప్రస్తుతం ఉన్న కొత్త బస్టాండ్ భవనం ఎగువ భాగంలో ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసింది. డిపో ఆవరణలోనే ప్రధాన రోడ్డుకు అంచున రేకుల షెడ్డును నిర్మించి ఇక్కడే బస్టాండ్‌ను ఏర్పాటు చేశారు. ఈ షెడ్డుకు ముందుభాగం నిజామాబాద్, హైదరాబాద్, ఇతర జిల్లాలకు వెళ్లే బస్సులకు ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేశారు. కొన్నేళ్ల పాటు ప్లాట్‌ఫాంగా కొనసాగింది. కాలక్రమంగా బస్టాండ్‌కు వివిధ దశలో అధునాతన భవనం సమకూరింది. దీంతో ప్లాట్‌ఫాం కోసం రేకుల షెడ్డు అవసరం లేకుండా పోయింది. గతంలో షెడ్డును తొలగించాలని వచ్చిన ప్రతిపాదన అధికారుల చర్చలకే పరిమితమైంది. దెబ్బతిన్న రేకుల షెడ్డు ఈదురుగాలులు, భారీ వర్షానికి అనూహ్యంగా కూలిపోతే, లాజిస్టిక్ కేంద్రానికి వచ్చే వినియోగదారులు, కేంద్ర నిర్వాహకులు, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

నర్సన్న జీవితం స్ఫూర్తిదాయకం



పెర్కిట్: ఏఐకేఎంఎస్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు నాయక్‌వాడీ నర్సన్న జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ జిల్లా సహాయ కార్యదర్శి దాసు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో బుధవారం నర్సన్న సంతాప సభ నిర్వహించారు. జిల్లాలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన నర్సన్న పీడిత జనుల పక్షానా పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో దేశెట్టి సాయిరెడ్డి, సూర్య శివాజీ, మార్క్స్, నిమ్మల భూమేశ్, గంగాధర్, ఎల్లయ్య, ప్రిన్స్, లక్ష్మి, ధనలక్ష్మి, సంజీవ్, సమీర్, గంగాధర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

బోధన్: పట్టణంలోని శక్కర్‌నగర్ ప్రాంతానికి చెందిన కారం స్వామి-లత కుమారుడు ప్రణయ్ సాయి జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐఐటీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటాడు. 2079 ర్యాంకు పొంది ఐఐటీలో సీటు సాధించాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ప్రణయ్ సాయిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి, నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్‌రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్ చారి, గోపికిషన్, రాంచంద్రరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

రుద్రూర్: రెజ్లింగ్ అండర్-15 పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన రుద్రూర్ హైస్కూల్ విద్యార్థిని సువేణిని బుధవారం స్వచ్ఛంద సంస్థ రైడ్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయి పోటీలకు వెళ్లనున్న సువేణికి వారు ప్రయాణ ఖర్చులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో కట్ట శ్రీనివాస్, కర్రోళ్ల కృష్ణ ప్రసాద్, కేవీ మోహన్, కొలస్ గంగాధర్, సాయిలు, రాంరాజు, కె రవి, కర్క అశోక్, అంబర్ సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులను ఆపాలి

బోధన్: బోధన్ ఆర్టీసీ డిపో నుంచి నిజామాబాద్ వైపు నడిపిస్తున్న పల్లె వెలుగు బస్సులు ఎడపల్లి మండల కేంద్రంలో నిలుపడం లేదని, బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సంఖ్య మేరకు బోధన్-నిజామాబాద్ మధ్య నడిచే బస్సుల సంఖ్య తగ్గించడం వల్ల సమస్య ఎదురవుతోందని పేర్కొన్నారు. ఈ నెల 12న ఎడపల్లి బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూసి విసిగిపోయి మధ్యాహ్నం వచ్చిన బస్సుకు అడ్డుగా నిలిచి నిజామాబాద్‌కు వెళ్లామని వివరించారు. బుధవాం మధ్యాహ్నం ప్రయాణికుల రద్దీ కారణంగా బస్సులు నిలుపకుండా వెళ్లిపోయాయన్నారు. బోధన్-నిజామాబాద్ మధ్య నడిచే ప్రతి సూపర్ లగ్జరీ బస్సులను ఎడపల్లిలో స్టాప్ కల్పించాలని కోరారు. ఈ బస్సులు అతి తక్కువ సంఖ్యతో వెళ్లడం వల్ల సంస్థ ఆదాయం నష్టపోతుందని వివరించారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్, జిల్లా ఆర్ఎం, డీఎంలు తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పొతంగల్‌లో పోలీస్ రోల్‌కాల్

రెంజల్: మండలంలో రోల్‌కాల్ నిర్వహిస్తున్నట్లు నవీపేట్ ఎస్సై వినయ్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని పొతంగల్ గ్రామంలో ప్రజల వద్దకు పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విలేజ్ పోలీస్ వ్యవస్థను పటిష్ఠ పర్చేందుకు ప్రతీ గ్రామానికి కానిస్టేబుల్‌ను నియమిస్తున్నట్లు వివరించారు. మండలంలో నిత్యం ఒక గ్రామాన్ని సందర్శిస్తామని అన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న భూమేశ్ రెడ్డి



బాధితులకు చెక్కులు అందజేస్తున్న రవిప్రకాశ్

డొంకేశ్వర్: మండలంలోని గంగాసముందర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన భూదేవి కుటుంబ సభ్యులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ.60వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశెరం భూమేశ్‌రెడ్డి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సాయన్న, శ్రీకాంత్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి, ఒడ్డెట్‌పల్లి, ముత్యంపల్లి, మాణిక్‌భండార్, అమ్రాద్ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవిప్రకాశ్ మండల కేంద్రంలో బుధవారం పంపిణీ చేశారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచులు భాస్కర్, ఎనుగంటి శంకర్‌గౌడ్, జలంధర్, మాజీ ఎంపీటీసీ రత్నం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

బోధన్: ఎడపల్లి మండలంలోని మంగల్‌పాడ్ గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమైనట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ నెల 13న ఇంటి నుంచి బయటికి వెళ్లిన తన భార్య తిరిగి ఇంటికి రాలేదని భర్త మోహన్ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బంధువులు, కుటుంబసభ్యుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదని తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

నాణ్యమైన భోజనం అందించాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్: పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎండీఎం సభ్యులకు మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. ఆర్మూర్ పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. శానిటరి ఎస్సై గజానంద్, పూర్ణమౌళి, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం జీపీ, వైద్య ఆరోగ్య సిబ్బందికి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దేగాం పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఆయేషా, హెల్త్ ఆఫీసర్ హకీల్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో శ్రీనివాస్, జీపీ కార్యదర్శులు రాజలింగం, నసీర్, శ్రీనివాస్, శేఖర్, దినేశ్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో నిరుపేద మహిళలకు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కోఆర్డినేటర్ కొత్తపల్లి రమేశ్ తెలిపారు. ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 30 మంది మహిళలకు 40 రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 80995 87454 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ కళాశాలల్లో, బాలుర వసతి గృహాల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ అధికారి సురేశ్ బుధవారం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతన్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: బీజేపీ బాల్కొండ మండల కార్యవర్గాన్ని పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ అధ్యక్షతన ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా బూసం సత్యనారాయణ, కొడచిన్న భావన్న, కాల రవి, గడీల రాజేందర్, ప్రధాన కార్యదర్శులుగా నక్కల గణేశ్, జమిలిగిరి సాయికిరణ్, కార్యదర్శులుగా కడ్తల్ రాజేశ్వర్, గెంట్యాల సాగర్, సుంకరి చిన్నయ్య, ఐరా ప్రవీణ్, కోశాధికారిగా జక్కం శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా అంగిరి రాజలింగం, కొత్తింటి రాకేశ్, గోదురు దేవేందర్, బండారి భూమేశ్వర్, బ్రహ్మరౌతు నర్సింగ్ రావు, దీకొండ శ్రీనివాస్, తోపారం అశోక్, నేరేళ్ల భోజందేర్, ఎంపాలా సుదర్శన్, కందారపు రమేశ్, సంజీవ్ సాయన్న, దుద్దెల దేవేందర్, కాసు బాలయ్య, బట్టు నవీన్, రొండ్ల ప్రశాంత్, మీసాల చంద్రశేఖర్, పిండోళ్ల నర్సయ్య, కాల రవి చిట్టీ, గున్నాయి సుమన్, నేరెళ్ళ నవీన్, తోట నవీన్, కుస్తాపురం చిన్నయ్య, వేణుగోపాల్, నానం నరేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.



అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను చేర్పించండి



బోధన్‌లో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న సీడీపీవో, ఏసీడీపీవో



రంగచారినగర్‌లో అంగన్‌వాడీ టీచర్లు

బోధన్: మూడేళ్ల వయస్సు లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని బోధన్ సీడీపీవో పద్మ అన్నారు. అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రాంతంలో ఉన్న శాంతినగర్ కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఏసీడీపీవో జానకి, సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ టీచర్లు శేషమ్మ, విక్టోరియా రాణి, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణం రంగచారినగర్‌లో ఉన్న అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందని టీచర్ అన్నారు.

మంత్రిని కలిసిన జీపీవో అభ్యర్థులు



మంత్రిని కలిసి విన్నవిస్తున్న జీపీవో అభ్యర్థులు

మాక్లూర్: గ్రామ పాలన అధికారి పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఆర్డర్లు ఇవ్వాలని కోరుతూ బుధవారం సచివాలయంలో రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డిలను ఉత్తీర్ణులైన అభ్యర్థులు కలిసి సమస్యను విన్నవించారు. జిల్లాలో మొత్తం 450 గ్రామ పాలన అధికారి ఉద్యోగాలు ఖాళీగా ఉండగా వీఆర్ఏ, వీఆర్‌వోలు కలిసి 302 మంది పరీక్షలు రాశారని అందులో 231 మంది ఉత్తీర్ణులయ్యారని అన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. ఉత్తర్వులు ఇవ్వటంలో ఆలస్యం జరుగుతుండటంతో అభ్యర్థులు మంత్రిని కలిసి సమస్యను విన్నవించారు. మంత్రిని కలిసిన వారిలో గున్నం సంతోష్, బి సాయినాథ్, పృథ్వి ఉన్నారు.

మహిళా రక్షణ చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న కో-ఆర్డినేటర్ స్వప్న

బోధన్: మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ పిట్ల స్వప్న సూచించారు. పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ ఉద్యోగులతో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళల లైంగిక వేధింపుల నిరోధక చట్టం -2013పై అవగాహన కల్పించారు. తోటి ఉద్యోగులు, అధికారులు ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వాంఛతో ఇబ్బందులకు గురిచేసినా లైంగిక వేధింపుల నిరోధక చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం సంస్థ అందించే పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో వెల్ఫేర్ బోర్డు సభ్యురాలు బేబిరాణి, ఉద్యోగులు మంజుల, తార, గీత, రాణి, అన్వర్ ఖాన్, సుదర్శన్, దయానంద్, కొండల్‌రావు, ఏఆర్‌కే రెడ్డి, రియాత్ ఖాన్, రాములు, హనీఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన ర్యాలీ

నందిపేట్: గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై మండలంలోని తల్వేద గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ.. మత్తు పదార్థాలతో జరిగే అనర్థాలను వివరించారు. యువత తప్పు మార్గంలో పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల రాజు, క్యాషియర్‌గా దాసరి గోపికృష్ణ, కార్యదర్శిగా లీడర్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సభ్యులు తెలిపారు.